సుల్తానుబజారులోని బాలికల ఉన్నతపాఠశాల, సంఖ్యలో హెచ్చైనను వ్యక్తిత్వప్రకాశము నోసిన మన ఆంధ్రుల ఆంధ్రత్వప్రకాశమునకై చేయుసేవయొక్క గొప్పతనము సూక్ష్మదృష్టికి కనబడకపోదు. ఆంధ్రుల విశ్వాసమునకు మనరాష్ట్రమున నిప్పుడుండు పరిస్థితులు ఉత్సాహాకరములుకావు. అట్టి నిరుత్సాహ పరిస్థితులలో ఆంధ్రుల వ్యక్తిత్వమును ప్రకాశింపజేయుటకు యేదోయొక స్థిరమైన సేవచేయవలెనని పట్టుదలతో బాలికల పాఠశాలను స్థాపించి క్రమక్రమాభివృద్ధి జెందించుచు నిర్వహించుచున్నవారు ఆంధ్రులకృతజ్ఞతకు సంపూర్ణపాత్రులనుటలో కొంచెమైనను సందేహములేదు. ఆంధ్రులవ్యక్తిశక్తిని ప్రకాశింపజేయుటకు బాలికలపాఠశాల యెంతటిసాధనమో బాలకులపాఠశాల అంతసాధనము కానేరదు. భావిసంతతియంతయు నేటి మాతలశక్తిపై యాధారపడి యుండునను అంశమును యెవ్వరును నిరాకరించరు. కావున మనఆంధ్రుల ప్రకాశమునకు రేపు మాతలు కాబోవు బాలికలలోని ఆంధ్రత్వమును ప్రజ్వలింపజేయుటకంటె పటుతరమైన సాధనములేదని స్పష్టము. నిజముగా నీబాలికల పాఠశాలఆంధ్రత్వకేంద్రమే.

ఈవాస్తవము సంతయు మొన్న ౨౨ డిసంబరునాడు సాయంకాలము అచటజరిగిన గీతాజయంత్యుత్సవములో శ్రీమాన్ అరవముదయ్యంగారు గమనించి ఆశ్చర్యపడినారు. ఉత్సవకార్యక్రమమును, బాలికలు సదరు పాఠశాలవలన యింతవరకు గడించిన అభివృద్ధికి నిదర్శనములన దగు గీతోపన్యాసములును గతసంచికలో ప్రకటింపబడినవి.

సర్వ వేదాంతసారమైన భగవద్గీతయొక్క గంభీరార్థమునుగూర్చి బాలికలు ఆంధ్రములో ఉపన్యసింప బూనుకొనుటయే ఆబాలికలుచదువు పాఠశాల చేయు సేవను ప్రశంసించుటకు చాలియున్నది. ఇంకను ద్రవ్యసహాయమున్నచో యీపాఠశాలను యింకను విస్తరించుటకును దీనివలన ఆంధ్రము మాతృభాషగాగల బాలికలకు యింకను యెక్కువలాభములుగలుగుటకును ప్రయత్నము కాగలదు. ప్రభుత్వమువారి దృష్టి యిట్టిసంస్థవైపు యేలనో యింతవరకుకూడ ఆకర్షింపబడలేదు. ప్రత్యక్ష సహాయమును పొందుటకై చేయబడిన ప్రయత్నములన్నియు యింతవరకు ఫలించలేదు. [illegible] ప్రజల విరాళములమీదనే యీసంస్థ ఆధారపడియున్నది. దీనికి స్థిరముగా [illegible] నిల్వయుండె ప్రతిసంవత్సరము [illegible] వడ్డీనిచ్చుచుండగల మూలధనమెంతో అవసరమై యున్నది. దీనిసంపాదనకే యిపుడు సంస్థయొక్క స్థాపకులు యెన్ని విధములనో ప్రయత్నించుచున్నారు. ఆంధ్రులలో ధనవంతులందరును ఉదార హృదయులై యిందుకు తమ విరాళములతో సహాయము చేయవలెనని యున్నారు. నిష్పక్షపాతబుద్ధియు, ధర్మాసక్తియుగల మనప్రభుత్వమువారు యికనైనను తమసహాయమునకు యిట్టిసంస్థయొక్క అర్హతను గ్రహింతురుగాక!

పెద్దగడియారం

మొఅజంజాహీ మార్కెట్టువద్ద పెద్దగడియారమొకటి స్థాపింపబడినదని తెలిసికొనుటకు సంతోషమగుచున్నది. మేమిదివరకు అట్టి గడియారమొకటి తూపుబజారు చుట్టుప్రక్కల ప్రాంతమునకు అందుబాటులోనుండునట్లు స్థాపింపబడిన కాలము విషయములో అశ్రద్ధగానుండు మన హైదరాబాదీయులకు లాభముగలదని సూచించియుంటిమి. మొదట సెంట్రల్ మార్కెట్టు అనబడి ఇప్పుడు మొఅజంజాహీ మార్కెట్టు అనబడుచోటు తూపుబజారుఇంకను ఆవలిప్రాంతమునకు ఉపయోగించునట్లు యీగడియారమును స్థాపించుటకుచాల తగినది. మద్రాసుతర్వాత ప్రసిద్ధనగరమని పేర్గాంచిన మన హైదరాబాదుకుతగినన్ని పెద్దగడియారము లున్నవని చెప్పవీలులేనపుడు, మొఅజంజాహీ మార్కెట్టు చుట్టుప్రక్కల ప్రాంతములకు ఉపయోగించునట్టిది ఒకటిఅవసరమని తలచబడుట ఆశ్చర్యముకాదు.

ఆంధ్రమహాసభ చిత్తునియమావళి

నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ చిత్తునియమావళి నొకదానిని శ్రీయుత బూ. రామకిషన్ రావుగారు ప్రభృతుల ఉపసంఘమువారు సిద్ధముచేసి ఖమ్మంలో సమావేశమైన తృతీయాంధ్ర మహాసభయందు నివేదించియుండిరి. అందుపయిన అవకాశము దొరకమిచేతను ఎక్కువసంఖ్య సభ్యులుగల ఉపసంఘముచే విమర్శింపబడుటచేతను యీక్రింది పదిమంది నామములుగల సభ్యులను ఉపసంఘసభ్యులు నెన్నుకొని నన్ను కార్యదర్శిగా నియమించియున్నారు. గాన మహాసభవారిచే నెన్నుకొనబడిన సభ్యులు తమయంగీకారము తెలిపి ముందు కార్యక్రమమునకు నన్నుదృక్షవిగాచేయ ప్రార్థించుచున్నాను.

ఉపసంఘ సభ్యులు

౧. నగరం	౧.	శ్రీయుతధర్మవీరవామననాయకుగారు
	౨.	,, కొన్నగడ్డల కోదండరామ శాస్త్రిగారు
	౩.	,, నరసింహారావుగారు
	౪.	,, పింగిలికోదండరామరెడ్డిగారు
౨. వరంగల్	౫.	,, మాదిరాజు రామకోటేశ్వరరావుగారు కార్యదర్శి
	౬.	,, ఈనాము వరదరాజులుగారు
౩. కరీంనగరం	౭.	,, గోవిందరావుగారు వకీలు హైకోర్టు
	౮.	,, జే. రామరావుగారు సిరిసిల్ల
౪. ఆసఫాబాదు	౯.	,, జయరాంరావుగారు హైకోర్టు వకీలు
	౧౦.	,, వరహరిరావుగారు బి. ఏ. ఎల్ ఎల్. బి.
౫. నిజామాబాద్	౧౧.	,, కోకట భూమారెడ్డిగారు దేశాయి
	౧౨.	,, బి. కేశవరావుగారు హైకోర్టు వకీలు
౬. మెదక	౧౩.	,, బన్సువెంకటేశ్వరుగుప్త గారు వకీలు
	౧౪.	,, చెన్నబసప్పగారు వకీలు
౭. మహబూబునగరం	౧౫.	శ్రీయుత నారాయణరావుగారు
	౧౬.	,, [illegible] వరసరాజుగారు
౮. నల్లగొండ	౧౭.	,, పులిజాల రంగారావుగారు వకీలు హైకోర్టు
	౧౮.	,, గోపాల్ రెడ్డిగారు
౯. అత్రాపుబల్దా	౧౯.	,, వెంకటరంగారెడ్డిగారు హైకోర్టు వకీలు
	౨౦.	,, కొండాపురం నరసింహారెడ్డిగారు

౧౦. [illegible] [illegible] కార్యదర్శి

మతసహిష్ణుత!

మ. ఘ. శ. విజాంప్రభువుగారు సర్వమతములయెడ సమదృష్టిగలవారనియు క్రిస్టియనులకు వారిని మనకప్రభువుగా నిచ్చియున్నారని అట్టి వారి స్వంతయిలాకాలో ప్రచారమునకు స్వాతంత్ర్యము దేవుడువరమిచ్చినను పూజారులువరమియ్యరు కాబోలు!

శాసనసభసభానిర్ణ[illegible]లు

మనశాసనసభలో ఉస్మానియా విశ్వవిద్యాలయము తరఫున పట్టభద్రులపక్షమున యెన్నుకొనబడిన [illegible] అధికారేతరులుగా ఎన్నుకొనబడినవారిలో శాసనసభాధ్యక్షునిగా [illegible] సవరణను మౌ. ఖలీలుజ్జమా బారిష్టరుగారు ప్రతిపాదించినారు.

కేంద్రసంఘ ప్రచారము
నిజామాబాదు

ప్రతాపరుద్ర గ్రంథాలయము

స్థాపితము	౫-౩-౨౭ ఫ.
పునస్స్థాపితము	౨౯-౪-౪౩ ,,
ఆంధ్రగ్రంథములు	[౪౭౩]
ఇంగ్లీషుగ్రంథములు	[౧౧౩]
సభ్యులు	[౨౯]
ప్రతిమాసపురాబడి	[రు. ౧౦-౧౨-౦]
ప్రతిరోజు గ్రంథాలయమునకు వచ్చువారు	[౧౫]

గ్రంథాలయమునుండి తెప్పించుపత్రికలు

౧. రహబర్ దక్కన్	ఉర్దు	దినపత్రిక
౨. గోలకొండ	తెనుగు	ద్వైవార పత్రిక
౩. ఫ్రీప్రెస్	ఇంగ్లీషు	దినపత్రిక
౪. వైదికాదర్శ	ఉర్దు	వారపత్రిక

ఉచితముగావచ్చు పత్రికలు

౧. సుజాతలరాణి	తెనుగు	మాసపత్రిక	శ్రీ. వి. నర్సింగారావుగారు విద్యార్థి
౨. ఆరోగ్యప్రకాశిక	తెనుగు	మాసపత్రిక	శ్రీ. వీరా ఆచారిగారు ఫోటోగ్రాఫర్
౩. మహాలు	ఉర్దు	,,	శ్రీ. యశ్వంతరెడ్డిగారు వకీల్.
౪. సత్ సంగత్	,,	,,	శ్రీ. నందుసింగుగారు మున్సాజర్ జంగ్లాత్
౫. చిత్రమయజగత్	హింది	,,	శ్రీ. ఆనందరావుగారును ఖజానేదార్ నజీఫాయాబు
౬. హైమాగ్జైన్	ఇంగ్లీషు	వారపత్రిక	శ్రీ.వి.పా. ఆచారిఫోటోగ్రాఫరుగారు.

౩౦-౨-౪౪ వరకు శేషము రు. ౩౬-౪-౪

ప్రతిరోజు పాఠకులు తీసుకవెళ్లుపత్రికలు [౯]

ఆంధ్రనిధికి విరాళములు

శ్రీయుత పప్పుకిషన్ రావుగారు హైకోర్టువకీలు	రు. ౨-౦-౦
,, బాపురావు మెున్సిఫ్ల్ కరుగారు వకీలు	౧-౦-౦
,, వి. శింగారవేలుగారు	౧-౦-౦
,, ఎన్. గంగారెడ్డిగారు	౧-౦-౦
,, నర్సింగరావుగారు	౧-౦-౦
,, బాలాజగారు	౧-౦-౦
,, ఎ. యస్. ఆచార్యగారు	౧-౦-౦
,, హరిచంద్ కోడ్లోకర్ గారు	౧-౦-౦
,, మన్ మోహన్ లాలుగారు	౧-౦-౦
,, వరదవకంటి క్రిష్ణమూర్తిగారు	౧-౦-౦
,, రాగినర్సయ్యగారు	౧-౦-౦
మొత్తం రు:	౧౨-౦-౦

పైవిరాళములు ప్రతాపరుద్ర గ్రంథాలయ కార్యదర్శులగు శ్రీయుతులు ఎన్. గంగారెడ్డిగారు వి. యస్. ఆచార్యగారు శ్రమయనకోర్చి [illegible] ఆంధ్రోద్యమమునకు సహాయము చేయించినందులకు వీరిరువురకు కృతజ్ఞుడను.

ఇట్లు
మం. వెంకటేశ్వరరావు
కేంద్రసంఘ ప్రచారకుడు

శ్రీ యాదగిరి యాత్రోత్సవము

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుండగు శ్రీయాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి యుత్సవం ప్రతిసంవత్సరము మార్గశిరశు॥ ౧౧ లు ప్రారంభమై బ ౭ తో సమాప్తి అగుచున్నయది శ్రీ భగవద్భక్తి జనావళికెల్లరకు విదితమే. ఈ సంవత్సరము ప్రతిసంవత్సరముకన్న జనబాహుళ్యము యెక్కువగనుండెను. శ్రీదేవాలయ కార్యనిర్వాహక సభ్యులు వహించిన శ్రద్ధాభక్తులు, యాత్రికులకు వారొనర్చినటువంటి సౌకర్యాదులు వేదశాస్త్ర తర్క వ్యాకరణ సంగీత హరికథా కాలక్షేప విద్వత్ సభలు, బ్రాహ్మణ వైష్ణవ సమూహమునకు షడ్రసోపేత భక్ష్యాన్న భోజన సంతర్పణలు పండిత సన్మానము మొదలగునవి యిట్లు జరిగియుండలేదని చెప్పుటకు యెట్టి సందేహము లేదు.

యాదగిరి యాత్రలో జరిగిన కవిత్వ సభ

నైజాం రాజ్యములో భువనగిరి తాలూకాయందు ఉన్న ప్రఖ్యాతివహించిన శ్రీ శ్రీ శ్రీ యాదగిరి నరసింహస్వామివారి సన్నిధిని ౨౧-౧-౩౮ తేదీని జరిగిన పండితమహాసభలో సాయంకాలము ౮ గం॥ ప్రాంతమున బ్రహ్మశ్రీ శతావధానులగు సత్యనుర్గేశ్వర కవులలో నొకరగు ద్వివేది సత్యనారాయణశాస్త్రిగారు ౧౦ నిముషములలో ౩౦ పద్యములు ఆశువుగా చెప్పి సభ్యులనందరను రంజింపచేసినారు. అందు ముందుగా కావ్యనిధి మహారాజశ్రీ చెలికాని అచ్చారావుగారి ఆంధ్రవాఙ్మయమునకు సహాయులును వారికీర్తికి మూలకారణులు వీరికి జనకులునునైన బ్రహ్మశ్రీ ద్వివేదినారాయణశాస్త్రిగారు

కం. ఆకెళ్ల వంశవారిధి
రాకాహిమధాముడితడు రాజితసు
శ్లోకులు నయ్యలుజియ్యలు
నాకొననిట మనకుమిత్ర వర్గ మెప్పుత్రా
జానపాటి కులాంబోధి చంద్రమూర్తి
రమ్యకవిశాస్త్రి పట్టాభి రామశాస్త్రి
మిత్రరత్న మితండు సావిత్రిసుకవి
కేశవాప్తుండు నీను సంగీతపాత్రి
హైదరాబాదు సత్య పారాయణుండు
భవ్య గోవిందరాజన్వ వాయభవుడు
ప్రణుత ఘనశీలి మాధవ రాయమాళి
అది గాగల మిత్రచయంబకూడ
నాశుకవితను జెప్పగా నరుగుమిరిక
యాదభూధర నరసింహ యాలకింప

మ. మహిశారత్నమునమ్మ యొకానతువు
లమ్మాయుంచు నెన్నాడె యి
స్పృహమా కేరుదశావిపాకమున
స్తంపాప్తి భాగ్యంబునై
మహిచక్రంబు జరించు చిమ్మోదకు నీ
మహాత్మ్య మావించియో
యహిరాట్తల్పుగ వచ్చినావె నరసిం
హా సుంత వీక్షింపవే!

ఈపద్యముల నాశువుగా చెప్పినారు. ఇంక సత్యనారాయణశాస్త్రిగారు.

సీ. వివిధవిద్యాపార వేత్తృనైపుణివిప్ర
సంఘార్చ్యటీ వాక్ప్రసార మెుకెడ
దంభాస్పృతాచ్యాది శంభారిపరివృత్త
కేశవ్యాభిభూత భూశక్యలాకెడ
ఘనాఘనస్ఫూర్తి విస్ఫురద్భాని కాంత
సదనము సదనము గరిమనొకెడ
భూపాలపసూన ప్రభూషణ విద్యోత్క
పీఠప్రభుత్వ కృత్త మెుకెడ
గీ. వరలుచున్నదిగ భూధర స్వామి స
[illegible]
పరిధి [illegible] వపుమ్ర సువ్రస చేశ
నైయ యాదాద్రి మణిపీఠ మౌళి వర.
శా. వైకుంఠంబున బాల్యభూషణ కియా
వ్యాజ్యంబు నోమూర్చ్యశా
నీకంబుల్ గనుబుద్ధి నోగిరినత్య
న్ను నారదేశంబుగా

రాకాకాశేయుట [illegible] పరిష్కరించి తై
రాగ్యవల్లిలా పోష్యవా
[illegible] కంబంబునా వచ్చియుండ్రుపుట కెం
తోక్షిప్తి యాదాద్రిపా.

ఇట్లా శిల్పుతో మాటాడుచున్నట్లు సభావర్ణనచేసిరి. ఇంకను నేపద్యమును పట్టిచూచిన వీరికి సంస్కృతమునందును కూడ కొంచెం ప్రవేశమున్నట్లు తోచును: కాని యంతకు ముందు వీరు ఆశువుగా చెప్పిన

శ్లో. అహోమాతః బ్రహ్మమనిపుణవిద్యాధి కరణీ
సభేయుంసమ్మాన్యాకేమిన కవితావ రమధువ
వినాస్వంసంశ్లిష్టో-హమపిచకవీంద్రోపి మనసా
సమాగచ్ఛాస్మాకంఫణితిమధికస్తుంతుసహసా:

యీ మంగళ శ్లోకమును చూడ ఉభయభాషలలోను వీరు కవీశ్వరులనుటకేమాత్రము సంశయము దొరకుటలేదు.

చ. తిరుపతివేంకటేశ కవిధీరులు వారలు యద్వితీయ శ్రీ
తిరుపతివేంకటేశ కవిధీరులు నైరహిమించుచున్న శా
స్తిరతరసత్యదుర్గ కవిశేఖరవంశజు వారలందునే
వరయగ సత్యశాస్త్రిని దయాంబుధిజూడవె యాదభూ
ధ్రపా

ఈపద్యమునుబట్టి జూచినచో సభలోవారు నుడివిన వాగ్ధాటినిపట్టిచూచినచో తిరుపతి వేంకటకవులు తరువాత "నిరంకుశాఃకవయః" అను అర్యోక్తి వీరికే తగియున్నదనుటకు సభవారు అనకతప్పినదికాదు.

మ. హనుమంతుండు నృసింహుడుగా
కఖిరహంగాధీశు లీ నల్గురుగా
మనముల్ త్రిప్పగ భల్లుకోపములు
గామా నావమానక్రియల్
దవరంగానిటు నూరకుండుమనె
కేకాశక్తి తేకున్న నీ
హనుమంతుగా దిరుమంచి కీర్తి
గొనుమా యాదాద్రిపాలాగ్రణీ.

తద్గర్భకర్తనుగురించి చెప్పిన యీపద్యము అర్ధశ్లేషగా యున్నదనుట చతురులకే గ్రాహ్యము. ఇంకను వ్యాక్యరీకళ మొదలగుఉపన్యాసములనిచ్చి సత్కారము బడసిరి.

భారతదేశమునకు భాషావిషయమున అత్యంత సేవ చేయ సమకట్టిన యీసత్యసుర్గేశ్వరకవుల నాయురారోగ్యైశ్వర్యాది సంపత్తుల చేరక్షించు గావుతయని సదా ఆభగవంతుని ప్రార్థించుచున్నాము.

ఇట్లు విబుధజనవిధేయుడు
శ్రీయాదగిరి నరసింహస్వామి సంస్థానపండితుడు
ఆకెళ్ల సూర్యనారాయణ శాస్త్రి
యాదగిరి

షహబాదు వార్తలు

చాకలివాండ్లు

వీండ్లతో చాకిరీతీసికొనుట యథాప్రకారముగానే జరుగుచున్నది. బహమను నెల ౨౮ తారీఖున రాజాబహాదరు వెంకటరామారెడ్డి ఓ.బి.ఇ. గారు అచ్చటికివెళ్ళి యుండిరి. ఆసందర్భమున అధికారులు చెప్పవలసినమాటలు గట్టిగాచెప్పిరట ఇంకను వాండ్లకష్టములుతీరలేదట! శ్రీరాజాగారి అనుగ్రహమువలనను అవ్వతాలుకదారు శ్రద్ధవలనను ముందుతీరగలవు.

కిరస్తానువంతులు

గూడెములో జనులకుబోధించుటకుపంతు ఎవ్వడికొంతకాలమునుండి పనిచేయుచున్నాడు యీనుదసాతకాల మతబోధనకొరకు ఒక యిల్లుకట్టించుకొనుటకు తహసీల్ దారుగారి సెలవుకోరెను. మౌ. అలీమహమ్మదుఖానుసాహెబ్ గారు యీసెలవు యివ్వకూడదనిఖ్రాసిరట. తరువాత మౌ. రషీదుద్దీనుసాహెబ్ అనువారు మొదటివారికివిరుద్ధముగా యిల్లుకట్టుటకు సెలవియ్యవచ్చునని అభిప్రాయము తెల్పి అవ్వల్ తాలుకదారు సాహెబ్ గారికిఖ్రాసిరట. తరువాతమూడవతహసీల్ దారుగారగు మౌ. రజియుద్దీన్ హసన్ సా. సెలవియ్యకూడదని యు ఇతడు రాజకీయప్రచారముచేయువాడని యు మతప్రచారము చేయువనియు పైవారికి తెలిపిరట. సెలవుకొరకనచునయు వదిలేక పంతులుడొక చిన్నగుడిసె వేసుకొని తనకర్తవ్యములనిర్వహించుచున్నారు. ఇదియుకొందరికిష్టములేనందున శ్రీరాజాబహాదరుగారువచ్చినప్పుడు వారితో ఫిర్యాదుచెయగా శ్రీవారు పంతులనుపిలిపించి వివరముల తెలిసికొని అతనికష్టము తొలగింపదలచినారట ! ఇదిసంతోషావహమగు విషయము.

కర్ణాటకసాహిత్య పరిషత్తు

ఈసంబంధమైన యుత్సవము రాయచూరు నగరమున ప్రథమముగా ౨౮ ౨౯.౩౦ బహమను తారీఖులలో జరిగినది

ఆంధ్ర మాత్రలు

[నైజాంలోని ఆంధ్రదేశంకోసం ప్రత్యేకం]

[గిరి]

గతవారములో ఖమ్మమునందుజరిగిన నిజాంరాష్ట్ర తృతీయాంధ్రమహాసభలో ప్రదర్శింపబడిన నాటిక)

(మహాసభప్రదేశం స్త్రీపురుషుల చేత క్రిక్కిరిసివుంటుంది, కొళ్లలో జింతాకుమాత్రలు తాకు సకమాత్రలు మొదలైనవాటిని అమ్మేవాళ్లూ బిరిపెకెంటు వోహా మన ప్రవేశం మాటుకేసులాంటి వయినపెట్టెలొంచిరెండుమూడుపేకెట్లుతీసి చేతులోపట్టుకుంటాడు. వుంకో చేతులోని చిన్ననికెల్ డబ్బిలోంచిమాత్రలుతీసి సభావేదికచుట్టూవున్న స్త్రీపురుషులకుపంచుతాడు. కొన్నత్రాలుకూడా పంచుతాడు వేదికమీదికిఎక్కి మాత్రలచెప్పిని గలగల చప్పుడు చేస్తో వుపన్యసిస్తాడు.)

అయ్యలార! మీ అమూల్యమైనకాలంలో పోహ రెండు నిమిషాలునాకొసంగండి. ఇప్పుడు నేనుమీకుపంచిన మాత్రలను మీనోటిలోవేసుకొనియేవుంటారు. వాటి రుచికూడా మీరుచవిచూస్తున్నారు. కాబట్టి వాటిమాహాత్మ్యాన్ని గురించి ప్రత్యేకంగాచెప్పుట అనవసరం. ఈమాత్రలపేరు ఆంధ్రమాత్రలు, దైవదత్తమైన నర్మ్రలవాయువునను సార్వత్రిక నోముకొక కార్యసను [illegible] వుక్కిరిబిక్కిరి చేసే జిరబెకోట్టు (Black hole)లో తరతరాలనుంచి బంధింపబడటంచేత అనేకరోగాలననుభవిస్తో సహజమానవత్వాన్ని గోలుపోయిన డెబ్బదిలక్షలఆంధ్రులకోసం ప్రత్యేకంగా మాకుపెసి తయా

[illegible]

(తేజ: బహద్దూర్ హిన్దుస్తాం)

విచిత్రవాదము!

[శివరత్న సంఘ సభ్యుడు]

[illegible]

[illegible]

కాలమాననివేదిక

[illegible]

పైరు

[illegible]

వ్యవసాయ సామగ్రి

[illegible]

ధాన్యముల ధరలు

[illegible]

మానసష్ట దావా

అదాలతు ఫౌజదారి అవ్వల్ సాజంగారి, [illegible] లో పెద్దమ్మ గాము, బాలమల్లయ్య పైన [illegible] దావా పెట్టెను. దాని పై అదాలతునుండి ఈ క్రింది విషయమై బాలమల్లయ్య పైన [illegible] లుము విధింపబడినవి.

నిన్న ౬ అమాను ౧౩౪౦ ఫ. [illegible] దగ్గర [illegible] పెద్దమ్మ ముద్దాయిని గదిలో పెట్టి తాళము వేసి ఆమెను బయటికి పోనీయక అపెరిని. మరియు ఆమె ఒక ముసల్మానుతో సంబంధము కలదని [illegible] చేసిరిని. కాబట్టి సిదాన్ [illegible] దఫా ౧౩౦ వ [illegible] ప్రకారము నేరము మోపబడి నది. ఇది అదాలతువారు విచారించవలసినదై యున్నది.

సరా: దస్తకతు.

మౌల్వీ మీర్ హాషిం అలీఖాన్

సాహెబ్ నాజం అవ్వల్.

[illegible]

మెదకుకు స్థానిక స్వపరిపాలనము

సూబేదారుగారి ఏర్పాటు

(ఒకవిలేఖరి)

మెదకు డిసెంబరు ౨౭ డిసెంబరు ఆ౯౩౮.

౨౫-౩-౧-౩౮ తేదివాడు నారాయణపురం (కలుసుట్లు తాలూకా) నుండి పోలీసులచేకొట్టబడి స్మృతితప్పి పడిపోయిన ౨౫ సంవత్సరముల తెలుగు జాతియువకుని మెదకుహాస్పిటలు కు (గవర్నమెంటు) తీసుకొనివచ్చిరి. అతనిశరీరమంతయు కమములచేనిండియుండెను. శరీరమంతటను బలమైనలాటీ తో గ్రుద్దినట్లున్నది. ఒడలంతయు వాచియున్నది. గొంతుగట్టిగా నులుమబడినట్లున్నది. గొంతుపైన గ్రుద్దినట్లుగుపడుచున్నది. అంతట మధ్యన స్మృతికలిగినప్పుడు మాటాడించగా మాటలాడజాలక గొంతుచూపించినాడు. ఒకచోట ఫాలముపైమాత్రము అట్లేయున్నవి ఈదెబ్బలకు నిజమయినకారణమేమోకాని ఇట్లు ఈయువకుడుకొట్టబడుటకు కారణము ఆయువకునితండ్రివల్ల ఇట్లు వినబడుచున్నది నారాయణపురంలో ఒకకలాలీయింట దొంగతనముజరిగినదట ఈయువకుడు నిత్యము రాత్రిళ్లు కలాలియొక్క ఆహ్వానముపై అతనియింటికి చనుచుండుటకు వెళ్లువాడట చోరీజరుగుటకు ౧౫ రోజులక్రిందటనుండి ఈయువకుడు అక్కడికివెళ్లుట మానుకున్నాడట. కలాలియొక్క ప్రేరణచేత పోలీసువారు రాత్రిపూట ఇతనిని పట్టుకొని నాకాలో బంధించి తెల్లవారువరకుకొట్టి స్మృతిహీనునిగా జేసి వదిలినారట. నాకావెంటవెళ్లిన ౨౦సంవత్సరముల ముసలియగు తండ్రివాదింపబోగా అతనినికూడాకొట్టి ఇవతలికి పంపివేసిరట. అని ఈ యువకునితండ్రి తెలుపుచున్నాడు.

స్థానిక స్వపరిపాలన

మెదకుకు యీమధ్య సుబేదారుగారు వచ్చినప్పుడు కొందరుపౌరులు పురపారిశుద్ధ శాఖవారిపై షికాయతు చేయగా వారు పౌరులనుసమాధానపరచి ఒకసూచన గావించినారట.

పురమంతయు వార్డులుగా విభజించుకొని ఒక్కొక్కవార్డుకు ఒక్కొక్కపెద్దను పౌరులే ఎన్నుకొన (ఓటింగుపద్ధతి ద్వారకాను) వలయును. ఇట్లుఎన్నుకొనబడినవారు మీరుమెంబర్లనబడుదురు. ఆయావార్డులయొక్క పారిశుద్ధ్యము విషయమై ఆమీరుమొహల్లా బాధ్యతవహించవలయును. పారిశుద్ధ్యత అవసరమున్న ప్రతివార్డుకు కొంతమంది మునిసిపలుపనివాండ్లు ఆయామీరుమొహల్లాల వశము గావింపబడుదురు. పనివాండ్లు అవార్డులో పనిపూర్తియగువంతకాలము అవార్డుయొక్క పరిధియాజిలను దాటరాదు దాటినచో మునిసిపలు మీటింగులో చేర్చుకునిశికాయతు చేయవచ్చును, ఈమీరుమొహల్లాలకు కమిటీమీటింగులలో ఓటింగుహక్కుయుండదు నాలుగుమీటింగులకుమాత్రము అహ్వానింపబడుదురు వీరిసలహాలనుకూడ అప్పుడప్పుడు కమిటీవారు అభ్యంతరము లేనంతవరకు గ్రహించెదరు. (ఈవిషయములు శానిటరి ఇన్స్పెక్టరు చెప్పినవి.)

పైనచెప్పినహక్కులన్నియు స్థానికస్వపరిపాలనామాత్రమున ప్రథమసోపానములు. సాధారణముగా మీరు మొహల్లాఆవార్డులోపలుకుబడిగలవారుగ యుంటారు కావున ప్రజలు, కూడ వారిసూచనలను తప్పకఅంగీకరించి పారిశుద్ధ్యశాఖవారికితోడ్పడగలరు. ప్రజలువినకుండ తమ యిండ్లముందు వీధులలో కావలెనని అసహ్యమైనవస్తువులువేసి ఆరోగ్యమునకు భంగముకలిగించినచో మీరుమొహల్లా కంప్లెయింటు చేసినచో అపరిశుద్ధ్యమునకు బాధ్యులగువారు కమిటీచె విచారింపబడి శిక్షింపబడుదురు మెదకుపౌరుల అదృష్టమువల్ల శ్రీ సుబేదారుగారు, దువ్వంతాలూఖ్దారుసా॥ గారు యీసూచనలుచేసియున్నారు. శ్రీ దువ్వంతాలూఖ్దారుగారి ప్రత్యేక శ్రద్ధవల్ల అప్పటికప్పుడె ౧౬మంది మీరుమొహల్లాలు ఏర్పడినట్లు తెలియుచున్నది, ఇకనువీరిని కమిటీవారు విశ్వాసపాత్రులుగా అంగీకరించి వీరిఅధికారము లివ్వవలసియున్నది. పౌరులువార్డుఅధికారులసూచనలగ్రహించి ఆరోగ్య భాగ్యములతో మనుచుండగాక స్థానికస్వపరిపాలనా, బీజములనాటిన శ్రీశ్రీ. సుబేదారుగారికిని, శ్రీశ్రీ దువ్వంతాలూఖ్దారు గారికిని మెదకుపౌరులు కృతజ్ఞతాబద్ధులై యుండగలరు.

మహారాజా బహాదరుగారి ఆగమనము

(స్వకీయవిలేఖరి)

బూర్గంపాడు పాలంచ తాలూకా వరంగలుజిల్లా ౨-౨-౩-౧౩౪౩ ఫ

మహారాణీవారి ఆగమనము

భద్రాచల శ్రీరామచంద్రమూర్తి దర్శనార్థమై, హిజ్ ఎక్సలెన్సి సర్ శ్రీకృష్ణప్రసాద్ మహారాజా బహాదరు ప్రధానామాత్యులధర్మపత్నియగు శ్రీ మహారాణీవారు సపరివారముగా దయచేసి యున్నారు. వీరింక నాలుగుదినముల వరకు స్వామిసన్నిధానమున భద్రాచలమందు నుండెదరు. శిబిరకూటము నేర్పరచియున్నారు. ప్రభుత్వపక్షమున, మహారాణీవారి గౌరవమర్యాదల ననుసరించి బాగుగా ప్రయాణసౌకర్యము లేర్పరచబడినవి.

అధికారుల మార్పు

పాలంచతాలూకా తహశీల్దారుగా నుండిన, శాంతస్వభావులగు సయ్యదు సజ్జాదుహుసేన్ సాహెబు, బి.ఏ. శిరపూర్ తాలూకాకు మార్చబడిరి వీరిస్థానమున, వరంగలుతాలూకానుండి, అనుభవశాలురును సుప్రసిద్ధ కార్యనిర్వాహణసమర్థులును, బహుభాషాకోవిదులును, అగు శ్రీగోవిందరావుదేశపాండ్యాజీనియమితహశీల్దారుగారిచటికి రాబడినారు. వీరిరాకవలన తాలూకా ప్రజలకు మిక్కిలిసంతోషము కలిగినది. యీతాలూకాయందలి బీదవారలగు, కోయ, కొండరెడ్డి,మాఅమాదిగ మొదలగు ఆవారికి, అడవిజాతిరైతుల కష్టములు వారించి, వారలకువలయు సహాయమొసర్చ జాలుదురని ప్రజలు నమ్మియున్నారు. తహశీల్దారుగారి అమూల్య పరిపాలనాదూషణములవలన, భద్రాచల దేవస్థానాభివృద్ధికి యింకను అవసరములగు నూతనవిధానములు ప్రవేశపెట్టబడునని యాత్రికులు, ప్రజలు. తలంచుచున్నారు.

ప్రభుత్వ వైద్యశాల

ఇచట ప్రభుత్వ మెడికల్ ఆఫీసరుగా యుండిన డాక్టరు యం శ్రీనివాసరావు, యల్.యం.యస్ గారు వైద్యవిశారదులు. వీరిహస్తవిశేషము అమృతతుల్యము. వీరియోగ్యతను గుర్తించి, వైద్యశాఖాధ్యక్షులైన కర్నలువార్మన్ వారలు గారు వీరికి అసిస్టెంటుసర్జనుపదవినొసంగి అష్ణలుగండా ఉస్మానియా ఆసుపత్రికి మార్పుచేయుటకు అర్డరు రాబడి యుండెను. వీరిస్థానమున, టి.మాణిక్యరావు. యం.బి. బి.యస్.గారు యిచటికిరావలసియుండిరి. నియమితదినసంఖ్యగతించినను నేటివరకు రాలేదు. కారణము తెలియదు. ఈ కారణమున డాక్టరు శ్రీనివాసన్ గారింకను యిచట నేయున్నారు. అసిస్టెంటుసర్జనుపదవినొందిన వీరికియిచ్చటిపౌరులు ప్రేమసూచకముగ విందొసంగి, గౌరవించి, తమసంతోషమును ప్రకటించిరి. వైద్యశాలనూతనభవనము పూర్తిఅయినదికాని, రోగులకు వంటశాల, డాక్టరుగారికి సేవకులకు నివాసగృహములు నిర్మింపబడలేదు. గౌరవనీయులగు వైద్యశాఖాధికారులీవిషయముల గమనింపప్రార్థన,

మామూళ్లు

(విలేఖరి)

[కొంచివారి గారిదగ్గర కొందరుజీడికల్లుమొదలగుగ్రామస్తులలోకమెుఱబెట్టుకొనినారు అందులో యీక్రింది యంశములుగలవని చెప్పబడుచున్నవి:—

ఈగ్రామములో పది జమాబందిమామూళ్లున్నవి. సర్కారువారు కొలాసుపాలను గాయిచ్చేమాఫీలలో పగమూడబ్బు పచేలుపట్వారీలువసూలుజేసుకొనియుందురు. [ఆనగాఒకరైతునకు నూరురూ. ఒకయేకుమాఫీఅయిన ౫౦ రూ. (గ్రామోద్యోగులకివ్వవలెను. అదివరకీఒకటీసు:] ఒకరిపట్టాకోరకికమారిపయెడల వీడరైన ౫ సం. పట్టా [అనగాఒకరైతుపరా, రీపట్టా ౧౦ రూ. కట్టిన ౫౦రూ.] ఇవ్వవలెను. బట్టపాట్టవెళ్ళిరైతులు వందలకొలదియివ్వవలెను. గ్రామోద్యోగులు అడిగినతనెబ్బుయివ్వకపోయిన ఆనాటినుండి వారికప్పచెప్పకుండపోవలెను. మునిమెడొక పురోహితుని యీమూములాక్రమించవలెనని యుతనిపైఅభియోగముబెట్టుటయేగాక ఆక్షరాస్యులగు వ్యవసాయకులందతినిగలిపి పోలీసుకప్పజెప్పిరి. దానిపై రైతులు నిరుడుజమాబందిమామూళ్లు ఎగవెట్టిరి. ఈయేడాకోపముచే గ్రామోద్యోగులు కుంటులందము ఏటలేనప్పటికి తరిపట్టా సొంతము పనూలుకిస్తుబందీపోగ్రాసినారు వ్యవసాయకులుఆరుపెలలనుండి మాభూములుబాండవి బ... కాలమాయచూపుడు తహసీల్ కచేరిలోఅర్జీలిచ్చియిచ్చి ... రైతు... తహసీల్ దారు గారు జీడికంటిలో ౧౨ దినములుండ కొంతేసియూడా భూములనక్క ఘమురియునటువారి దస్తరంతనక్కనేయుతేదని స్ఫురించుచున్నది.

శిద్దిపేట పాఠశాలలో

తెలుగువృద్ధికై యత్నము

(విలేఖరి)

శిద్దిపేట ౨౮-౩ ౪౮ ఫ:—

ఇచ్చట మాధ్యమిక పాఠశాలకొరకు నిర్మింపబడినభవనము పాఠశాలవారిస్వాధీనము చేయబడినది. పూర్వముబడిగృహమునుండి కఱసామానులన్నియు నూతనభవనమునకు చేర్చబడుచున్నవి. ప్రభుత్వపుఉద్యోగస్థులుమతియు. గ్రామస్థులును ప్రవేశోత్సవముజరుపుటకు ఉత్సాహముతో చందాలిచ్చుచున్నారు. రంజాన్ పండుగ అయినతర్వాత ఉత్సవముజరిపెదరట.

ఈమాధ్యమిక పాఠశాలయందు శ్రీయుత యస్. రామచంద్రాచారిగారు [ఉపాధ్యాయుడు] తెనుగుశాఖనుబాగుపఱచవలెనని చాలప్రయత్నించుచున్నారు. వీరు తామకోరిన ఉపాధ్యాయులనిద్దఱిని తనకొసంగిన తెనుగుశాఖ బాలురసంఖ్య హెచ్చించుటయేకాక వారితెలుగుజ్ఞానమును చాలవృద్ధికితెత్తునని నొకవిజ్ఞాపనపత్రముపై యధికారులకువ్రాసుకొనిరి ప్రధానోపాధ్యాయుడుకూడ వీరిసదుద్దేశమునకు తోడ్పడి పైయధికారులకు వీరికనుకూలముగానే వ్రాసిపంపిరి, పైయధికారులువారికోరిక ననుసరించి వారికిసహాయ్యము గావారుకోరినఉపాధ్యాయులనిద్దఱినొసంగిన ఇచ్చటి హైందవులమతభాషభాగుపడునని చాలనమ్మికకలదు. ఈ రామచంద్రాచారిగారు ప్రవేశోత్సవసందర్భమున నీతిదాయకమగు నొకనాటకమును పిల్లలచేప్రదర్శింపనున్నారు, పిల్లలకుబోధించుచున్నారు.

ప్లేగువల్ల భగవంతుడు జ్ఞప్తికివచ్చుట

దీనికిచుట్టుప్రక్కలనున్న గ్రామములోని జనులందఱు మూషికపతనముచే భయపడి గ్రామమున వెలుపలగుడిసెలలో నివసించుచున్నారు. ఈపరిస్థితులను చూచి ఇక్కడికోమటివారందఱుభయపడి రుద్రాభిషేకమును చేయించుచున్నారు. పగలు ౧౨-౧గంటలనుండి ౪౧ గంటలవరకు; రాత్రి ౯గంటలనుండి ౧౧గంటలవరకు భజనకూడజరుగుచున్నది. పూజసమయమున స్త్రీలు, పురుషులందఱువచ్చి పూజ, అగుటలకుండి తీర్థప్రసాదములతీసుకొనిపోవుచుందురు. పూజచేయు శ్రీయుత సుబ్రహ్మణ్యముగారుకూడ చాలభక్తిశ్రద్ధలతో పూజచేయుచున్నారు, పూజ ఎనిమిదిపదిదినములు జరిగినతర్వాతఇచ్చటిపాఠశాలలోనమతియు అరుంధతీయులగృహములలోను ఎలుకలుపడుటచే శ్రీయుత సుబ్రహ్మణ్యముగారుభయపడి తాముచేయుచున్నపూజ వ్యర్థమగునని తలంచి కోమటులనందఱను రావించి, "మీరందఱుక్రమముగా భజనకువచ్చుటలేదు. భజనకుకొందఱుమాత్రమేవత్తురు, వారున్నంతభక్తిమీకుండిన ఎంతోఅనుకూలముగానుండును ఇకముందేమైనజరిగిన నేనుఏమాత్రము బాధ్యుడనుగాను" అని నుడివిరి. అప్పటినుండి కోమటివారందఱు ఇతరులవలెక్రమముగావచ్చి భజన సలుపుచున్నారు ఎప్పుడునుజ్ఞాపకమునకురాని భగవంతుడు ప్లేగుకారణమున జ్ఞాపకమునకువచ్చుటకడుచిత్రము.

డాక్టరుకు టీచరుకు తగాదా

ఇచ్చటనొక ప్రభుత్వసహాయముపొందు ఖాస్గీ ఔషధాలయముగలదు డాక్టరుగారగు శ్రీ గుత్తివాసుదేవరావుగారికి మోల్విహిదయతుల్లాయను నామముగలయొక ఉపాధ్యాయునికిబిల్లువిషయమై తీవ్రమగు ఉత్తరప్రత్యుత్తరము జరిగినవి. దీనివిచారణకొరకు మహాబూబునగరమునుండి సివిల్ సర్జన్ గారువచ్చి డాక్టరు గారిబిల్లు ఇప్పించక నేవారిద్దఱికి సంధికలుగజేసిపోయిరి.

బడిలోఎలుకలుపడ గానే ప్రధానోపాధ్యాయులు గారు బడికిసమీపమున తామునివసించినగృహమునందు బడిచేర్పరచి, తాము గ్రామమునకు వెలుపలనున్న ఆర్డ్కంటిలో నివసించుచున్నారు, వీరిపరోపకారబుద్ధి కడుశ్లాఘ్యము.

సదాశివపేట పాఠశాల

౨౧బహామన్ నాడు పాఠశాలలోసభజరిగినది శ్రీయుత చన్నబసప్ప హెడ్కానిస్టేబులు గారు అధ్యక్షతవహించిరి. బాలికలు సంభాషణలసల్పిరి, గీతములపాడిరి ఉపాధ్యాయులఉత్సాహము ప్రశంసింపబడెను. ముఖ్య ప్రభుత్వగారికిర్తి శ్లాఘింపబడి వారికిదీవెనలిచ్చుట జరిగినది.

సనాతనుల ప్రచారము

తిల్లాడ

[ఒక విలేఖరి.

ఇప్పటికిదాదాపు ౩-౪ మాసములనుండి మా సనాతనుల ప్రచారము అధికముగానున్నది. ప్రస్తుతము ఎచ్చటను లేనికలవరము ఆడావిడి మా గ్రామమువంటే ఆవరించియున్నది. ఎందుకన ప్రపంచకములో అనేకమయిన ప్రజాహితసంస్థలు, సంస్కారసంఘములుండెను మా గ్రామములో నొక గ్రంథాలయముకలదు. అట్టి గ్రంథాలయము ఒకవిధముగా కేంద్రసంఘమువారి ప్రోత్సాహమునచే స్థాపింపబడినదనవచ్చును. అప్పటినుండి సనాతనులు ఇంకేమున్నదిరో! మన బ్రాహ్మణ్యము పోయినదన్నది. మన గ్రామములోకూడా యువకులు సంఘము స్థాపించి అట్టిసంఘములో బ్రాహ్మణ వైశ్య యువకులుకూడానున్నారటరో యని యాతువాక్కట్టిస్పృత్తపై భజన లుసాగించిరి. అంతియేగాక పాపము బ్రాహ్మణయువకులను కొంతయలజడి కలుగజేసిరి. గ్రంథాలయముపై వారు చేసిన కొన్నియన్యాయపనులు లోగడ గోలకొండపత్రికలో చదువరులు గమనించియేయుందురు. అందునతోడు ఇంతలో ఖమ్మముమెట్టునందు తృతీయాంధ్రమహాసభ జరుగునని పత్రికలో ప్రకటింపబడినది. అందుపై బడినకలవరమత్యద్భుతము. సరే. అదియిట్లుండ మా గ్రామమున కొంతవిన్నవించుకొందుము. బ్రాహ్మణయువకులపై లేని నిందలు మోపి చేసినయాగడము లటుండ ఇక మా పైకొంత ప్రచారము సాగించిరి. అదియెట్లన మా చుట్టుపట్టు గ్రామములలోగల సనాతనులమని చెప్పుకొను ప్రముఖులతో మా గ్రామవైశ్యులు, కొందరు బ్రాహ్మణయువకులు కలిసి పుస్తకాలసంఘము పెట్టి పత్రికలు తెప్పించి మాల మాదిగలలో కలపటానికి ప్రబోధముచేయుచున్నారని ప్రచారముచేయుచున్నారట. దీనికి సాదృశ్యము మమ్ములకొందరిని పెద్దమనుష్యులను భ్రమింపజేయుటయు దానికి తగు సమాధానము చెప్పకుండుటయు [illegible]. కావున మా సనాతనుల ప్రచారము. ఇంకనూ కమ్ము చదవలేము. ఇక వీరి అకమ్మ ప్రచారముదిద్దుబాటు పత్రిక ద్వారా ఒకొక్కటి విన్నవించుకొందుము. చదువరులు మా సనాతనుల కర్మమార్గమును పరికింతురుగాక.

[వ్యక్తిద్వేషపూరితములును అమాయామాత్ర పేరితములును అయినవి ప్రకటింపబడవు

గో. ప. సం.]

శ్రీ మాణిక్యప్రభు సప్తాహ మహోత్సవము

జోగిపేట

[ఒక విలేఖరి]

౨౮-౮-౧౩౪౪:—

మెదకుజిల్లాలోనేరిన యీజోగిపేటలో భావనామ సంవత్సర మార్గశిర శు॥ ౧౧ ప్రభృతి మార్గశిర బ॥ ౫ పర్యంతం [౧౦] దినములవరకు శ్రీమాణిక్యప్రభు భక్తమండలివారి యత్నముతో సప్తాహమహోత్సవము జరుపబడినది. ప్రతిదినము యేడతెగక భజనయామమున కొక జట్టుచొప్పున నియోజితులైరి. సప్తాహమునందన్న దానమునకు పూనుకొనినవారి నామావళి యీదిగువ బ్రకటితము. శ్రీయుత భోజరాజు నరసింహులుగారు, శ్రీ గాండ్ల చినబోగన్నగారు శ్రీయుత సిలకంటి రామన్న మదిరనారాయణగార్లు శ్రీ కొమ్మి జగన్నాథ్ గారు శ్రీ విఠలనారాయణగారు. శ్రీపోకలవెంకన్న వంకోలరామయ్యగార్లు శ్రీ చింతలశంకరయ్యగారు శ్రీ. రంగమొగులయ్యగారు శ్రీ మనుసానిపల్లి నారాయణగారు పెరెల్లి ప్రతిమొకదినము అన్నదానమునకు పూనుకొని వేలకొలది బీదలకు తృప్తిగా భోజనమిడిరి. చాకాపేళతను యుత్సవము నాడు ఇచటివారు మఠిచుట్టుపక్కల [౧౦] గ్రామములనుండి హరిజనులు బీదలు 3 వేల శ్రీయుత మనుసానిపల్లి నారాయణగారి యన్నదానముచే పరితృప్తినొందిరి. మాణిక్యప్రభు పూజ, మహాభాగవతపారాయణము, హరికథ, రుద్రాభిషేకము, శ్రీ గోపాలకృష్ణలీల మున్నగునవి స్వయముగా జరుపబడెను.

ప్రమాదము

సప్తాహము జరుగుదినములలో [మార్గశిర శు॥ ౧౪] గురువారమొక బీదపద్మశాలబాలుడు దీపారాధనచేయు నిమిత్తమై మందిరోపరిభాగమునకు వెళ్లి కాలుజారిపడెను. స్థానిక వైద్యాలయమున చికిత్సనందుచున్నాడు. గాయము శీఘ్రముగా మానుచున్నది.

ఈసంవత్సరమత్యంత యుదారబుద్ధితోయున్న దాతలు మొదలైన భక్తమహాశయులు సత్కార్యమునకు చేయూతనొసగి నిర్విఘ్నముగా జరిగించిన కార్యనిర్వాహకులెల్లరు ప్రశంసనీయులు.

శ్రీ జోగినాథ గ్రంథనిలయము

శ్రీయుత పట్వారి నారాయణగారి కృషివలన స్థానికవర్తకులలో నిద్దరు ఆంధ్రదైనికవారపత్రికల తెప్పించుచున్నారు. అనతికాలమున గ్రంథనిలయము పునరుద్ధరించెదరని గాఢమగు విశ్వాసముగలదు. సరస్వతీమందిరముపై స్థానికవర్తకమహాశయుల దృష్టిప్రసరించు యుత్సాహముతో పనియొనరించిన గ్రంథాలయము పూర్వస్థితి ప్రచ్ఛదశ్శకి రాగలదు.

సంస్థానాధిపతులలో చలనము

కలకత్తా! జన 3.—

బ్రిటిషుఇండియా ప్రజలందరుకుగూడ జాయింటు కమిటీనివేదికను నిరసించుటవలన సంస్థానాధిపతులలో ప్రకృత్యనుస్పతి తగినది. సి.ఎస్. శ్రీనివాసశాస్త్రిగారు పూనాలో మితవాదులసభలో చేసిన ఉపన్యాసమువలన వారిలో సంచలనము నాలంకరించినది. బ్రిటిషుఇండియావారికి నష్టముకలిగించుటకు దొరతనమువారు అసెంబ్లీలో సంస్థానాధిపతుల ప్రతినిధులను కీలుబొమ్మలుగా నుపయోగింపదలచిరని బ్రిటిషుఇండియాలోని రాజకీయవాదులందరు ఏకగ్రీవముగా తెలుపుచుండుటచే సంస్థానాధిపతులు దీనినిగూర్చి బాగా నాలోచింపసాగిరి.

"బ్రిటిషుఇండియా ప్రజలకు అవసరముగా ఆగ్రహము కలిగించుట మాకిష్టములేదు." అని సంస్థానాధిపతులలో ప్రముఖులు ఇండియా దొరతనమువారికి తెలియజేసిరి. "సంస్థానములవారికిని బ్రిటిషుయిండియావారికిని విరోధములను కలిగించుటకు సాధకములుగా సంస్థానాధిపతుల ప్రతినిధులను దొరతనమువారెన్నడును ఉపయోగించగూడదు అని సంస్థానాధిపతులిపుడు నాను కృతనిశ్చయులైరి. చివరకు దేశమున ప్రజాప్రభుత్వమే యేర్పడగలదని సంస్థానాధిపతులు తెలిసికొనిరి. గాన బ్రిటిషుయిండియా అభివృద్ధినిఖర్వముగా నిరోధించునని దొరతనమువారు సంస్థానాధిపతుల ప్రతినిధులనుపయోగించుటను సంస్థానాధిపతులంగీకరింపరు" అని యిప్పుడుకలకత్తాలోనున్న ఒక సంస్థానము యొక్క ఉన్నతోద్యోగి అమృతబజారు పత్రికావిలేఖరి తెలిపెను.

[యు. ప్రె.]

శ్రీ లక్ష్మీరాయమిడిల్ స్కూలు భగవద్గీతా పరీక్షలు

(కొల్లాపురం)

ఆపరీక్షపత్రములు బ్రహ్మశ్రీవిద్యాక్ సరిపల్లె విశ్వనాథశాస్త్రి ఎం.ఏ. నైజాంకాలేజి పండితులచే పరిచూడబడినవి. పరీక్షఫలితములనుపంపుచు శ్రీశాస్త్రిగారిట్లు వ్రాసియున్నారు. ఉత్తీర్ణులైనపిల్లలను ప్రోత్సహించుటకుగాను తగురీతి బహుమానములియ్యబడినవి. పిల్లలవిషయమై యిట్లు వ్రాసిరి. "కొల్లాపురం యీధర్మప్రచురమునకుద్యానము యీమూలకముగనాడు కల్పించినందులకు స్కూలు హెడ్ మాస్టరుగారగు రామస్వామియయ్యగారు ప్రశంసాపాత్రులు. పత్రములుపరీక్షించినయనంతరము నిస్సంశయముగ నాకుగోచరించినవిషయమేమన విద్యార్థులిట్టివ్యాసంగములో ప్రవేశపరీక్షయిచ్చి కళాశాలకురాగలిగిన నేను ధన్యుడను. నేటిదనుక మేము పాఠములుచెప్పుచున్న ఎఫ్. ఏ. పిల్లలకుగల భాషాపరిచయమును బట్టిచూడ శబ్దసంస్కారముకలవిద్యార్థులు కనుంగడుమున్నతులు. భావములు శ్రుతిమనసులు పుగపలవడగలవు. భాష, స్వీయభావములు వ్యక్తీకరించుటకు వలనగు శిష్టసాంప్రదాయ సిద్ధముగ భాషయందుటచాలకష్టము. హైదరాబాదు ఆంధ్రమునకు కవిలేక యింతిస్వచ్ఛముగ యీచిన్నతనములో బాలురుతతనొంది యుత్తీర్ణులుకాగలిగినదట నాకు సుహృదానందకరమగువిషయము. ఈవిద్యార్థులిట్లె యీసునుపుగా యొద్ది శిక్షణసి పెద్దలప్రశంసను పాత్రులుకానలెనని నిశ్చయించుచుండి కలయును పరిశీ భాగ్యములిచ్చి రక్షించుగాక."

గోసుకొండ లక్ష్మీనారాయణ బి.ఏ బి.ఇ డి.
గౌరవ కార్యదర్శి
స్నేహాలకోపలాసంఘము.

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1.8-0
ఉచ్చల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
వంశోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
శ్రీశీకంటిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
చారుమీనారు	0.1-0
పంచముల చరిత్ర	0-8-0
హాలీకల్దాసు జయంతి	0-2-0
కాల్లు కుబూలియ్యతులు 100 కి	2-0-0
ప్రామిసరీనోట్లు ,,	2.0-0

వలయువారు,—
గోలకొండపత్రికాలయము తూర్పుబజారు
హైదరాబాదు (దక్కన్).

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీ వ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది.

ప్రకటనరేట్ల వివరములకు:— "మేనేజరు గోలకొండపత్రిక" హైద్రాబాదు, అని వ్రాయుడు.

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

21/

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy